## రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

కాజీపేట, నవంబర్ 3 : రైలుకింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. కాజీపేట జీఆర్పీ సీఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కడిపికొండ బ్రిడ్జి సమీపంలోని వాషింగ్ సైడ్ లూప్ లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వయసు 35–40 ఏండ్ల మధ్య ఉంటుందని, కుడి చేతిపై ఎంపీ పింకీ అనే పచ్చబొట్టు ఉందన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఎవరైనా సంబంధీకులుంటే కాజీపేట జీఆర్పీ స్టేషన్ లేదా 9959425483 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

ఖానాపురం, నవంబర్ 3 : పురుగుల మందు తాగిన విద్యార్థిని చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన బిక్కుసాబ్, షాహనాజ్ దంపతుల కుమార్తె ఆఫ్రిన్ (17) నర్సంపేటలోని ముస్లిం మైనారిటీ కళాశాల హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. కొద్ది రోజుల క్రితం కళాశాలకు దసరా సెలవులు ఇవ్వడంతో ఇంటికి వచ్చింది. సెలవులు ముగియగానే అక్టోబర్ 31న తండ్రి కళాశాలకు వెళ్లమని చెప్పడంతో ఆఫ్రిన్ మనస్తాపానికి గురై పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపారు. కాగా, ఆఫ్రిన్ మృతదేహాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ సోమయ్య సందర్శించి నివాళులర్పించారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**WANTED**



★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391. NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

**BUSINESS OFFER**

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468. NT-320324

**PLOT FOR SALE**



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180. NT-318000

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

**అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# కాళేశ్వరంతో తెలంగాణ సస్యశ్యామలం

### పండుగలా మారిన వ్యవసాయ రంగం

- రాష్ట్రంలో ప్రతిపక్షాలకు కాలం చెల్లింది..
- రూ.80వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షన్నర కోట్ల అవినీతి ఎలా సాధ్యం?
- రాహుల్‌గాంధీ రాజకీయ అపరిపక్వతకు ఇది నిదర్శనం
- సమన్వయంతో పనిచేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటం..
- మంత్రి సత్యవతిరాథోడ్
- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఖేల్ ఖతం
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత
- కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత

మరిపెడ, నవంబర్ 3 : తెలంగాణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఉన్నతమైన విజన్‌తో పని చేస్తున్నారని, పార్టీ శ్రేణులమంతా సమన్వయంతో పనిచేసి బంగారు తెలంగాణలో భాగస్వాములవుతామని గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ స్పష్టం చేశారు. శుక్రవారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామీణ మారుమూల గిరిజన తండాకు చెందిన ఆడబిడ్డగా తనను సీఎం కేసీఆర్ గుర్తించి ఎమ్మెల్సీ, ఆపై రాష్ట్ర కేబినెట్ మంత్రిగా ఉన్నత పదవులిచ్చారని తెలిపారు. తనకు అత్యున్నతమైన రాజకీయ జీవితం కల్పించిన కేసీఆర్‌కు జీవితకాలం రుణపడి ఉంటానని చెప్పారు. సీఎం కేసీఆర్ నిర్ణయమే పార్టీకి శిరోధార్యమన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అందరం కలిసి పనిచేసి డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విపక్ష పార్టీలకు కాలం చెల్లిందన్నారు. డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి లేదని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాయన్నారు. రూ.80వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్షన్నర కోట్ల అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొనటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలను పల్లెల్లోకి వెళ్లి చూడాలన్నారు. వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు అమలు చేస్తుండగా, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ చాలంటూ చులకన చేసి మాట్లాడడం దుర్మార్గమని, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమకుమార్‌రెడ్డి రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో రైతులపై కాంగ్రెస్ వైఖరి స్పష్టమైందన్నారు. ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దుకాణాలు ఖేల్ ఖతమన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్న జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ నేతలు తెలంగాణ వనరులను గుంటనక్కల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. ప్రాణాలను పణంగా పెట్టి సీఎం కేసీఆర్ చేసిన ఉద్యమం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని దోపిడీ దొంగల పాలు చేయొద్దన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మహిళలు తాగునీళ్ల కోసం మైళ్ల దూరం నడిచివెళ్లేవారని, రైతులు సాగునీళ్లు, కరెంట్ కోసం అరిగోస పడ్డారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలోనే సీఎం కేసీఆర్ కరెంటు 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు వేలకోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి చివరి ఆయకట్టునూ పారిస్తూ, తెలంగాణను సస్యశ్యామలం చేశారన్నారు. 24గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సుభిక్షమైన పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో వందకు పైగా శాసనసభ స్థానాలను గెలుచుకుని హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మాట్లాడుతూ.. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి డోర్నకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించినట్లు తెలిపారు. ఇవే తనకు చివరి ఎన్నికలని, పార్టీ శ్రేణులు మరోసారి రోజులు కష్టపడి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తన కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా, రాజకీయంగా తనకు విద్వేషాలు లేవని, సమష్టి కృషితో బీఆర్ఎస్‌ను బలోపేతం చేద్దామన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి సీఎం కేసీఆర్‌తో సాధ్యమన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే ఇంటింటికీ సన్నబియ్యం, రూ.400కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు దశలవారీగా రూ.16వేలకు పెంపు, రైతుబీమా తరహాలో సీఎం కేసీఆర్ బీమా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, కురవి జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నూకల శ్రీరంగారెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి , కొమ్మినేని రవీందర్, కొంపెల్లి శ్రీధర్‌రెడ్డి, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, చిల్ల సహదేవ్ పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

- అన్ని ఏర్పాట్లు చేశాం: కలెక్టర్ శశాంక
- తొలి రోజు ఒక నామినేషన్ దాఖలు

మహబూబాబాద్, నవంబర్ 3(నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని, నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. శుక్రవారం ఆయన మీడియా సెంటర్‌లో ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, జవాబుదారితనంతో నిర్వహిస్తామన్నారు. ఈ నెల పదో తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, ప్రభుత్వ సెలవు రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ ఉండదన్నారు. జిల్లాలో 4.67లక్షల మంది ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 539 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అక్టోబర్ 31 వరకు మదర్ ఓటర్ రోల్ పూర్తయినట్లు చెప్పారు. 10న సప్లిమెంటరీ రోల్ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి మొదటి విడత అక్టోబర్ 31 నుంచి నవంబర్ ఒకటి వరకు రెండు రోజులు ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ఈవీఎంల మొదటి విడుత రాండమైజేషన్ పూర్తి చేశామని, 15 తర్వాత రెండో విడుత రాండమైజేషన్ చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేక ఓటు వేయలేని స్థితిలో ఉన్న దివ్యాంగులతో పాటు వృద్ధులకు కూడా ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, 18,900 మందికి ఫాం నంబర్ 12 డి అందజేశామన్నారు. వాహనాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని జీపీఎస్‌కు లింక్ చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా 29 ఫిర్యాదులు అందగా, 18 పరిష్కరించామని, మరో 11 ఫిర్యాదులకు తగిన ఆధారాలు లేక తొలగించామన్నారు. 18 ఫిర్యాదుల్లో 8 ఫిర్యాదులకు ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పారు. 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని, నిబంధనలు అతిక్రమిస్తు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 87వేల ఓటరు గుర్తింపు కార్డులకు గాను 69 వేలు పంపిణీ చేశామన్నారు. అనంతరం ఎన్నికల పోలింగ్ విధానం, ఓటర్ చైతన్యం కోసం ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎంసీఎంసీ కమిటీ మోడల్ అధికారి సురేశ్, పశుసంవర్ధక శాఖ సుధాకర్ పాల్గొన్నారు.



నామినేషన్ వేస్తున్న స్వతంత్ర అభ్యర్థి వెంకన్న

### తొలి రోజు ఒక నామినేషన్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం నుంచి మొదలైంది. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మానుకోట నియోజకవర్గంలో తొలి రోజు ఒక నామినేషన్ పడింది. నెల్లికుదురు మండలం కీమానాయక్ తండాకు చెందిన గుగులోత్ వెంకన్న స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఒక్క కూడా దాఖలు కాలేదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.